ప్రజాశక్తి
శుక్రవారం 25 ఏప్రిల్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





## జువేరియాకు అభినందనలు

**ప్రజాశక్తి-నెల్లూరు :** పది ఫలితాలలో రూరల్ నియోజకవర్గంలోని నవలాకుల గార్డెన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, సిపిఎం ల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్ కుమార్తె మహమ్మద్ జువేరియా 594 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపధ్యంలో విద్యార్థిని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ రామచంద్రా రెడ్డి భవనంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ,జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అభినందించారు. వారు మాట్లాడుతూ ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన అబ్దుల్ అజీజ్ కుమార్తె జువేరియా జిల్లాలో మూడో స్థానం రావడంతో అభినందనీయమన్నారు. విద్యార్థినికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు కె అజయ్ కుమార్ మూలె వెంకయ్య మాదాల వెంకటేశ్వర్లు ఎం పుల్లయ్య గోగుల శ్రీనివాసులు షేక్ రెహానా బేగం జువేరియా తండ్రి అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు


జువేరియాను అభినందిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, తదితరులు

# కోవూరు సుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

## ప్రభుత్వమే నిధులు కేటాయించాలి - రైతు సదస్సు తీర్మానం

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరు చక్కెరఫ్యాక్టరీని ప్రభుత్వమే కొనసాగించాలని, అందుకు అవసరమైన నిధులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలని చెరకు రైతు సదస్సు తీర్మానించింది. గురువారం చక్కెర ఫ్యాక్టరీ వద్ద .రైతు సంఘం ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత చెరకు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రవీంద్రన్ పాల్గొన్నారు. చెరకు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. రవీంద్రన్ మాట్లాడుతూ కర్ణాటక,తమిళ నాడు రాష్ట్రాలలోని సహకార రంగంలోని చెరకు ఫ్యాక్టరీలకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సహకారంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్నాయన్నారు. ఆంధ్ర రాష్ట్రం లోని ప్రభుత్వాలు సహకార రంగంలోని ఫ్యాక్టరీలను అమ్మేందుకు ప్రయత్నాలు చేయడం అన్యాయం అన్నారు. రైతులు న్యాయ స్థానాలు ఆశ్రయించి అమ్మనీయకుండా నిలుపుదల చేశారన్నారు. అందులో కోవూరు సుగర్ ఫ్యాక్టరీ రైతుల పోరాటం అభినందనీయమన్నారు. ఈ పోరాటానికి తమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. చెరకు కు మద్దతు ధర టన్నుకు రూ.5500 కోరుతున్నామన్నారు. పంజాబ్ ప్రభుత్వం ఎఎపి, ఎస్ఎపి కలిపి రూ. 4500, హర్యానా రూ.4000, తమిళనాడు రూ.2800 ఇస్తుందన్నారు. 2002లో చంద్రబాబునాయుడు చెరకు ఫ్యాక్టరీ పున:ప్రారంబి .స్తారన్నారు. చిదంబరం సుప్రీంకోర్టులో కేసు వాదించారన్నారు. స్వామినాధన్ కమిషన్‌ను కేంద్రం అంగీకరించడం లేదన్నారు. స్వామినాధన్ కమిషన్ సిఫార్సు అమలుకు కేంద్రం సిద్ధంగా లేదని, తమిళనాడు రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్రాహ్మణ్యం అన్నారు. చెరకుకు ధర ఎంతో ప్రాధాన్యతమైందన్నారు. ఫ్యాక్టరీ యజమాని, రైతులు అంటూ ప్రభుత్వాలు మాటమార్చు తున్నారని ప్రశ్నించారు. రైతులు ఐక్యంగా పోరాడాలని అన్నారు.కార్యక్రమంలో చెరకు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి ఎం. సూర్య నారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిళ్లా రఘురామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలెవెంగయ్య, సిఐటియు నాయకులు గోనె దయాకర్, జి.శేషయ్య, ప్రసాద్ రెడ్డి, హనుమంతరావు, మల్లి కార్జున్ రెడ్డి, ఎస్కె బాబు, బుజ్జయ్య,పెద్ద అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

## 'సోమిశెట్టి'కి తుది వీడ్కోలు

### హాజరైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**ప్రజాశక్తి-కావలి :** ఉగ్రవాదుల దాడిలో హతమైన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన రావు భౌతికకాయం గురువారం ఉదయం 10 గంటల కు కావలికి చేరింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మధ్యాహ్నం మధు సూదన రావు భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ, పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి అమాయకుల ప్రాణాలను బలిగొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా, వారిని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. మధుసూదన్ కుటుంబ సభ్యులను తాను విచారించానన్నారు. ప్రభుత్వాలు ఎన్ని లక్షలు ఎక్స్ గ్రేషియో అందజేసినా ఈ కుటుంబానికి, వారి పిల్లలకు మధుసూదనరావు లేనిలోటును తీర్చలేమన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉగ్రవాదులపై చర్యల గురించి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ఇంత కన్నా తాను ఉగ్రవాదుల పై చెప్పలేనని, రెండ్రోజుల్లో మంగళగిరిలో పార్టీ సమావేశం జరిపి అప్పుడు ప్రత్యేకంగా ప్రెస్ మీట్ పెడతామన్నారు.మృతిచెందిన మధుసూదనరావు భౌతికకాయాన్ని చూసేందుకు వేలాదిగా ప్రజలు పోటెత్తారు. పలువురు మంత్రులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ముందు భాగాన నిలిచారు. శ్మశాన వాటికకు ఈ యాత్ర చేరుకుంది. అనంతరం సాయంత్రం 5.30. గంటలకు ప్రభుత్వలాంచనాలతో సోమిశెట్టి మధు సూదనరావు భౌతిక కాయానికి అంత్య క్రియలు నిర్వహించారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

# కాశ్మీర్‌ను కాపాడుకోవాలి

## దేశ ప్రజలు మద్దతు ఇవ్వాలి -కొవ్వొత్తులతో సిపిఎం ర్యాలీ

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :** జమ్మూ కాశ్మీర్‌ను కాపాడుకోవాలని, అక్కడ శాంతియువత వాతావరణం నెలకొల్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి నెల్లూరు గాంధీబొమ్మ వద్ద ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాశ్మీర్‌లో అమానుషంగా టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో 25 మంది ప్రాణాలను పొట్టనపెట్టుకున్నారని, అమాయకమైన ప్రజలను ఇలా ఉగ్రవాదులు హతమార్చడం హేయమైన చర్య అన్నారు. దీనిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తుందన్నారు. వారి కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. దేశవ్యాపితంగా కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతకంగా ఈ చర్యలను ఖండించాలని, దేశ ప్రజలంతా ఒకతాటిపైకి వచ్చి ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకున్న చర్యలు ఏమాత్రమూ సరిపోవని, పాకిస్తాన్‌కు పాఠం నేర్పాలని చూస్తున్నారు. ఉగ్రవాదులు దేశంలోకి ప్రవేశించి, నరమేధం సృష్టించి ఏమాత్రమూ ఆందోళన లేకుండా మళ్లీ వెళ్లారన్నారు. కాశ్మీర్‌లో భద్రత సరిగా లేదన్నారు. ఇది భద్రతా వైఫల్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం జమ్ము కాశ్మీర్‌ను ప్రశాంతంగా ఉంచడానికి, అక్కడ 3 కోట్ల మంది ప్రజలను విశ్వాసంలోకి తీసుకొని, ఉగ్రవాద వ్యతిరేక ఉద్యమం నిర్మించాలని, దీనికి మతం రంగు పులమకూడదన్నారు. ఉగ్రవాదానికి మతం, కులం, లేదన్నారు. అందరూ జాతీ, దేశ వ్యతిరేకులన్నారు. అందరికీ నివాళి అర్పిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఉద్యమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు, కె. అజయ్ కుమార్, నాయకులు జి. నాగేశ్వరరావు, కొండా ప్రసాద్, మస్తాన్‌బీ, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టిన సిపిఎం నాయకులు

## ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు అందజేయాలి : కెవిపిఎస్

**ప్రజాశక్తి-నెల్లూరు**

జనాభా ప్రాతిపదికన ఎస్‌సి కార్పోరేషన్ రుణాలు అందజేయాలని, డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ జీవితచిత్రం నాటకాన్ని జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నగరంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రఘురామయ్య, ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ సామాజిక చైతన్య ఉత్సవాలలో భాగంగా మే నెల 6వ తేదీ నగరంలోని టౌన్ హాల్లో జరుగుతున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకం ఆధునిక హంగులతో ప్రదర్శించడం జరుగుతుందని, ప్రజాతంత్ర వాదులందరూ తమ కుటుంబాలతో సహా హాజరై సామాజిక ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సికార్పొరేషన్ రుణాలను ఇచ్చేందుకు ఆన్లైన్లో నమోదు చేసుకోమంటున్నారని, అయితే జిల్లా మొత్తానికి కేవలం 1400 రుణాలను మాత్రమే ఇస్తామంటున్నారని ఇది కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనన్నారు. జనాభా ప్రాతిపదికన అర్హులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జి .సుధీర్ నాయకులు నూ కలపాటి.మోహన్, శ్రీపతి వెంకయ్య, కే జాన్, తలారి దేవదానం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ. పుల్లయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య ఉన్నారు.


మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

## హైస్కూల్‌కు వస్తువులు వితరణ

**ప్రజాశక్తి-కందుకూరు :** 1973-74 సంవత్సరం కందుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, వారు చదువుకున్న స్కూల్ కు "అహుజ " కంపెనీ లేటెస్ట్ మోడల్ అంప్లిఫైర్, కార్డులెస్ మైక్ లు 2 రూ. 25000 విలువ కలిగిన వాటిని గురువారం బహూకరించారు. హెడ్మాస్టర్ నరసింహారావు, ఉపాధ్యాయులు రమణయ్య , పెరుగు ప్రసాద్, గుడ్లూరి వెంకటేశ్వర రావు ,ఇప్పగుంట శ్రీనిధి,ఉపాధ్యాయినులు సరస్వతి , ఉర్దూ టీచర్ ,1973-74 పూర్వ విద్యార్థుల తరపున మంచిరాజు వెంకట మురళీ మోహన్, దొనవల్లి రమేష్, ఎస్కె సంధాని బాషా, అక్కల ఉమామహేశ్వరరావు,ముచ్చెలి ఉమామహేశ్వరరావు, బొమ్మిశెట్టి కోటేశ్వరరావు, గోనుగుంట సుబ్రహ్మణ్యం, ఉరిమి వెంకట సుబ్బారావు, ఏకాంబరం సత్యనారాయణ ఉన్నారు.



## రక్తదానం మిన్న

**ప్రజాశక్తి-కందుకూరు :** మండలంలోని కొండముడుసు పాలెం గ్రామానికి చెందిన తలమంచి వంశీ వాళ్ళ నాన్న తలమంచి శ్రీను మొదటి వర్ధంతి సందర్భంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌లో గురువారం రక్త దానం చేశాడు. తన తండ్రికి ఘనమైన నివాళులు అర్పించారు. కందుకూరు పట్టణ యువతకి ఒక మంచి సంస్కృతితో స్ఫూర్తిగా నిలిచిన తలమంచి వంశీకి కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ షాజుద్దీన్ , కందుకూరు రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు అభినందనలు తెలిపారు. యువత అందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కందుకూరు రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు ఆకాంక్షించారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి :ఇంటూరి

**ప్రజాశక్తి-కందుకూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ సోమవారం ఉదయం కందుకూరు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్‌లో జరిగే జాబ్ మేళాను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. జాబ్ మేళాకు హాజరు కావాలనుకునే నిరుద్యోగ యువకులు ముందుగా ఈ కింది వెబ్ సైట్ ద్వారా వివరములను నమోదు చేయించుకొని జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. వివరాలకు .ఇమ్రాన్ 9848050543, బాలశ్రీ 6301543185,శ్రావణి 7286822789 సంప్రదించాలని కోరారు.

## మలేరియా నివారణకు సమిష్టి కృషి

**ప్రజాశక్తి-నెల్లూరు :** ప్రజల సహకారంతోనే మలేరియా నివారణ సాధ్యమౌతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారణి డాక్టరు సుజాత స్పష్టం చేశారు. గురువారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. నేడు ప్రపంచ మలేరియా దినోత్సవమని, నగరంలో భారీ ర్యాలీ ప్రదర్శన అనంతరం డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిఎంఓ ఈ .హుస్సేనమ్మ మాట్లాడారు. అడిషినల్ డిఎంఅండ్‌హెచ్ఓ ఖాదర్‌వలి ఉన్నారు.

## ఇండోసోల్ కంపెనీ ఏకపక్ష ధోరణి

### చేవూరు రైతుల ఆవేదన

**ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :** రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా పరిశ్రమలు పెట్టి స్థానిక యువతకు ఉద్యోగాలు ఇస్తామని ఇండోసోల్ కంపెనీ వారు ప్రజలకు మాయమాటలు చెప్పి, విలువైన భూములను కారు చౌకగా కాజేస్తున్నారని సాయి పబ్లిక్ స్కూల్ అధినేత బాసం .వెంకటేశ్వర్లు, ఎల్లాంటి వెంకటేశ్వర్లు, ఎం రమణా రావు, పైనిడి.శ్రీహరిబాబు, మాదేపల్లి .మాలకొండయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇండోసాల్ కంపెనీ అరాచకత్వాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గతంలో నివాస గహాలకి ఆనుకొని ఉన్న 583.586 సర్వే నెంబర్ లోని పొలాలను , రెసిడెన్షియల్ జోన్ లో ఉంచి ప్రస్తుతం వీటిని ఇండో సోలార్ కోసం భూసేకరణలో చేర్చారన్నారు. గతంలో రెసిడెన్షియల్ జోన్ లో ఉన్న పొలాలను రెసిడెన్షియల్ జోన్ లోనే ఉంచి నోటిఫికేషన్ నుంచి తొలగించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. గతంలో భూసేకరణ నుంచి మినాయింపు ఇస్తామని చెప్పారని, కానీ మాట తప్పి, సర్వే నంబర్ 580,581,582,583, 586,230,231,232,571,574,576, లలో ఉన్న భూములను, నవంబర్ 25వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చారని, దీనివలన ఎస్సీ కాలనీలు, సాయి పబ్లిక్ స్కూల్ నిర్వాహ కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. వెంటనే అధికారులు స్పందించి నోటిఫికేషన్ ఇవ్వాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. లేదంటే కందుకూరి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్ష చేపడుతామని వారుహెచ్చరించారు.

## భ.ని.కా సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**ప్రజాశక్తి -నెల్లూరు**

కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని, సంక్షేమ పథకాలు నిలివేస్తూ వైసిపి ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 1214ను రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి. నరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శన గాంధీబొమ్మ ప్రాంతం నుంచి లేబర్ కార్యాలయం వరకు నిర్వహించారు. లేబర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మికులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ధర్నా అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు లేబర్ కార్యాలయంలోని అధికారులను కలిసి తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు సహకరించాలంటూ వినతిపత్రం అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపి రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.నరసింహరావు మీడియాతో మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం నిమిత్తం సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని ఎన్నో ఉద్యమాలు , పోరాటాలు చేసి ఒక సమగ్రమైన చట్టాన్ని సాధించుకున్నామన్నారు. ఆచట్టాన్ని అనుసరించి 10 లక్షల నిర్మాణ వ్యయం దాటిన ప్రతి నిర్మాణ యజమాని నుంచి ఒక శాతం చెస్ భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క శాతం చెస్ చోప్పున వసూలు చేసిన తాలుకా నిధులు రూ. 4,298 కోట్లు ఉన్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శాసన మండలికి తెలియజేశారని గుర్తు చేశారు. ఆ నిధుల ఇతర కార్యక్రమాలకు వినియోగించకుండా భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కోసం మాత్రమే వినియోగించాలని డిమాండ్ చేశారు. మొత్తం 9 డిమాండ్లతో నేడు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్, జిల్లా అధ్యక్షులు ఎస్కె ఛాన్‌బాషా, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి ఏ.పెంచలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.సంపూర్ణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కె.కొండా ప్రసాద్, పి.హరి, ఎస్కె ఖలీల్, ఎస్కె నజీర్, జిల్లా కమిటీ సభ్యులు బత్తల రత్తయ్య, ఎస్కె బాదుల్లా, ఎస్కె షమీవుల్లా, జిల్లా ఆఫీస్ బేరర్స్ జె.చిరంజీవి ఉన్నారు.


ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

# గంజాయి ముఠా అరెస్టు

**ప్రజాశక్తి-నెల్లూరు :** ఒడిశ్శా రాష్ట్రం నుంచి గంజాయి తీసుకొచ్చి నగరంలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఐదుగురు నిందితులను సంతపేట పోలీసులు అరెస్టు చేయడంతోపాటు వారి నుంచి ఐదు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం సంతపేట పోలీసు స్టేషన్‌లో నిందితుల వివరాలను నగర డిఎస్‌పి పి.సింధుప్రియ మీడియాకు వెల్లడించారు. ఒడిశ్శాలోని గంజాం జిల్లా , భరంపూర్ గ్రామానికి చెందిన రంజిత్ నాయక్ ప్రస్తుతం నారాయణరెడ్డి పేట ప్రాంతంలో నివాసముంటున్నాడు.)పొదలకూరు రోడ్డు సెంటర్, ప్రగతినగర్ 9వ వీదికి చెందిన షేక్ హుస్సేని, సారాయి అంగడి సెంటర్ , ప్రగతి నగర్ 5వ వీది ప్రాంతానికి చెందిన షేక్ రఫీ, నారాయణ రెడ్డి పేట గ్రామానికి చెందిన రాపర్తి అలియాస్ నాపర్తి భాను ప్రకాష్, కిసాన్‌నగర్, రాజీవ్‌గాంధీకాలనీ ప్రాంతానికి చెందిన పూడి వంశీకృష్ణ వద్ద గంజాయి ఉన్నట్లు పక్కా సమాచారం రావడంతో పోలీసులు తనిఖీ చేసి అరెస్టు చేశారన్నారు. ఆఐదుగురి నిందితుల్లో తొలి ముగ్గురు నేర చరిత్ర కలిగిన వారేనన్నారు. నిందితులు గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒకొక్క ప్యాకెట్టు రూ.300ల లెక్కన రూ.50 వేల వరకు సంపాదించే వారన్నారు. నగరంలో శాంతి భద్రత పరిరక్షణ నిమిత్తం పోలీసులు పెన్నానదికి వేళ్లే మార్గంలో తనిఖీలు చేస్తున్న సమయంలో ఆ నిందితులను అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభను కనపరిచిన ఎఎస్ఐ ఎస్.వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ జి.సుబ్బారావు, మల్లికార్జునయ్య, విజయ మోహన్, కానిస్టేబుల్ అల్లాభక్షు, ఎం.వెంకటేశ్వర్లు, జి.గోపిలను ఎస్‌పి అభినందించారన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

## పారిశుధ్య పనుల పర్యవేక్షణ

**ప్రజాశక్తి-నెల్లూరు :**

నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 2 వ డివిజన్ సిరి గార్డెన్, నరుకూరు సెంటర్, గుడిపల్లిపాడు, బందావనం గార్డెన్స్ తదితర ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజను వ్యాప్తంగా ప్రధాన డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు .నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 8 వ డివిజన్ కామాటి హరిజనవాడ, 9 వ డివిజన్ నజీర్ తోట, పుట్ట వీధి పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

## చమురు శుద్ధి కర్మాగారంలో విదేశీ భాగస్వామ్యం

### సౌదీ అరేబియాకు చెందిన ఆరాం కో సంస్థతో పెట్టుబడులకు ఒప్పందం


**ప్రజాశక్తి-కందుకూరు**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతిపాదిత చమురు శుద్ధి కర్మాగారంలో సౌదీ అరేబియా భాగస్వామ్యం ఖరారైంది. సౌదీ అరేబియాకు చెందిన ఆరాంకో సంస్థ బిపిసిఎల్ చమురు శుద్ధి కర్మాగారంలో 26శాతం పెట్టుబడులు పెట్టడానికి సూత్ర ప్రాయ ఒప్పందం కుదిరింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ల మధ్య జడాలో మంగళవారం రాత్రి జరిగిన చర్చల్లో ఈ సూత్రపాయ ఒప్పందం కుదిరిందని బిజినెస్ స్టాండర్డ్ పత్రిక తెలిపింది. కాశ్మీర్‌లో ఉగ్ర మారణకాండకముందు నరేంద్ర మోడీ సౌదీ అరేబియాదేశంలో పర్యటించారు. నెల్లూరు జిల్లా రామాయపట్నం సమీపంలోని చేవూరు- రావూరు లో సుమారు రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో చమురు శుద్ధి కర్మాగారం తో పాటు పెట్రో కాంప్లెక్స్ నిర్మించడానికి భారత్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు నిధులు సేకరణకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ కొంతకాలంగా ఆరాం కో కంపెనీతో చర్చలు జరుపుతుంది. నరేంద్ర మోడీ ,మహమ్మద్ బిన్ సల్మాన్‌ల మధ్య సూత్ర పాయ ఒప్పందంతో ఇన్నాళ్లుగా జరుగుతున్న చర్చలు ఇప్పుడు ఫలప్రదం అయ్యాయి. పెట్టుబడులకు బదులుగా చమురు శుద్ధి కర్మాగారానికి అవసరమైన ముడిచమురను అత్యధిక భాగాన్ని తమ దేశం నుంచే కొనుగోలు చేయాలని సౌదీ అరేబియా షరతు విధించింది. అయితే ఈ షరతును భారత్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ అంగీకరించలేదని తెలిసింది. పెట్టుబడుల నిష్పత్తిల మేరకు ముడిచమురును కొనుగోలు చేస్తామని భారత పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ హామీ ఇచ్చింది. అంతేకాక ముడిచమురు రవాణా ఖర్చులు భరించడంతోపాటు, చమురు ధరలో రాయితీ ఇవ్వాలని ఆరాంకో సంస్థకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ స్పష్టంగా చెప్పిందని తెలిపింది.




## ఉగ్రదాడి హేయం : తూమాటి

**ప్రజాశక్తి-కందుకూరు :** జమ్ముకశ్మీర్ ఉగ్రదాడిలో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ వాసుల మరణంపై ల్లా శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటనలో టెర్రరిస్ట్‌ల దాడిని తీవ్రంగా ఖండించారు.బాధిత కుటుంబీకులకు మాధవరావు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మతులకు సంతాపం ప్రకటించారు. ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.



## సిద్ధార్థ విద్యార్థుల విజయభేరి

**ప్రజాశక్తి -కందుకూరు :** 'పది' ఫలితాలలో సిద్ధార్థ విద్యార్థులు "విజయభేరి" మోగించారని కరస్పాండెంట్ జి రామారావు తెలిపారు.600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన సిద్ధార్థ పాఠశాల విద్యార్థి అనుమాల. వర్షను సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి రామారావు, సిద్ధార్థ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు , అధ్యాపక బందం అభినందించారు. 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 22 మంది, 500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 36 మంది, ప్రతి ఇద్దరిలో ఒక్కరు 500 కు పైగా మార్కులు సాధించారు. సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి. రామారావు మాట్లాడుతూ క్రమశిక్షణ, నిరంతర ప్రోత్సాహం ఈ అద్భుతమైన ఫలితాలకు కారణమయ్యాయన్నారు.



## ఒవెల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి -నెల్లూరు :** నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతి నగర్ లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ందరూ తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథులుగా సిఎమ్‌డి ఆర్ వేణు, సిఇఒ ప్రమీల, జి ఎం మహదేవ్, డీజీఎం శ్రీనివాస్ ఈడి బాలు ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. వేణు మాట్లాడుతూ చిన్నారులు సినిమా పాటలతోపాటు ఇతర పాటలు పాడుతూ ప్రదర్శన ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పిల్లలందరూ చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు..ఎజీఎం సునీల్ హై స్కూల్ ఇన్చార్జి మల్లికార్జున ప్రైమరీ ఇంచార్జ్ రమాదేవి ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుప్రజ ఉన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచండి..


**ప్రజాశక్తి - లింగసముద్రం :** గ్రామాల్లో ఉన్న చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని డివిజన్ పంచాయతీ కార్యదర్శి కెకష్ణమోహన్ చెప్పారు.మండలంలోని చిన్నపవని,పెద్దపవని గ్రామములో జరుగుతున్న ఇంటింటికి తడి చెత్త పొడి చెత్త సేకరణను గురువారం మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. ఆయన సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. చిన్నపవని సర్పంచ్ దామ సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి రషీద్ పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

**తోటపల్లిగూడూరు :** ప్రతి గ్రామాన్ని ఆ గ్రామ ప్రజలు స్వయంగా పరిపాలించడమే పంచాయ తీరాజ్ వ్యవస్థ ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్య మని సర్పంచ్ అన్నం శారద పేర్కొన్నారు. తోటపల్లిగూ డూరు మండలం నరుకూరులో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం అత్యంత ఘనంగా జరి గింది. శారద మాట్లాడారు. గ్రామ కార్యదర్శి ప్రవళిక, ఎంపీటీసీ సభ్యు లు కొణతం రఘుబాబు, పంచాయతి వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాకం వెంకయ్య ఉన్నారు.

**సైదాపురం :** దేశాభివద్ధిలో గ్రామ పంచాయతీల కీలకం అని ఎంపిడిఒ శివకుమార్ అన్నారు.గురువారం వ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**గుడ్లూరు :** గ్రామ పంచాయితీలలో ప్రజలకి మెరుగైన సేవలందించాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరు మండల పరిషత్తు కార్యాల యంలో ఎంపిడిఒ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం జరిగింది. ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ నాయకులు జెనిగిర్ల నాగరాజు మాట్లాడారు. గుడ్లూరు సర్పంచి పాల కీర్తి శంకర్, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర నాయకులు జన్నిర్ల నాగరాజు తదిరులు పాల్గొన్నారు.


బహుమతి అందజేస్తున్న ఎంఎల్ఎ

## విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు దాసరి విజయ్, దొడ్ల మల్లికార్జున్ ప్రోత్సాహాలు అందివ్వడం సంతోషకరమని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మండలంలో పదవ తరగతి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు దాసరి సుహాసిని చారిటబుల్ ట్రస్ట్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు గుడి భార్గవ్, షేక్ నెహాపర్వత్ ,నెల్లూరు హారిక లను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. దాతలు దాసరి విజయ్,దొడ్ల మల్లికార్జున్ ఆమె అభినందించారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ట్రిపుల్‌ఐటీలో అప్లై చేసుకోవడం ద్వారా ఇంటర్ బిటెక్ వరకు ఆరు సంవత్సరాలు ఉచిత విద్య అందుకోవడం జరుగుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో మొదటి స్థానం సాధించిన నర్సాపురం పాఠశాల ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.రాబోవు పరీక్షల్లో రాష్ట్రంలోనే కోవూరు నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, చెంచు కిషోర్ బాబు, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ముంగర గోపాల్ యాదవ్, గంపల సుబ్రహ్మణ్యం, ఎంఇఒ సునీల్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ముజీద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

## భూసార పరీక్షలపై అవగాహన.

ప్రజాశక్తి- ఉదయగిరి
మండల పరిధిలోని నేలటూరు, కొండయ్య పాలెం గ్రామాల్లో వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయంగా సాగు చేయాల్సిన పంటల సాగుపై, భూసార పరీక్షలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు పూర్తయ్యాయని, నేల సారం కోల్పోకుండా అదును బట్టి ఆరుతడి పంటలైన మొక్కజొన్న, వేరుశనగ, వర్షాధారంగా పెసర, మినుము, నువ్వు సాగు చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతూ తమ పొలాలకు భూసార పరీక్షలు చేయించుకొని, సాయిల్ హెల్త్ కార్డు పొందాలన్నారు. రైతులు తప్పనిసరిగా ప్రస్తుత సీజన్‌కు అవసరమైన ఆరుతడి పంటలు లేదా వర్షాధార పంటలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భూసార పరీక్షల ఆవశ్యకత, మట్టి నమూనాల సేకరణ విధానంపై రైతులకు వివరించారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కరస్పాండెంట్‌కు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలంలో మొత్తం 16 పంచాయతీలను 5 ప్రైవేటు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఉన్నాయి. పాఠశాలలో పదవ తరగతి 129 విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 107 మంది82.95 శాతం పర్సంటేజీ ఉత్తీర్ణత సాధించారు. వారిలో బోగోలు మండలం విశ్వనాథరావుపేట గ్రామంలో ఉన్న ఎస్ ,ఆర్ ,కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి లక్ష్మీ ప్రియా 585 మార్కులతో మండలం ఫస్ట్ సాధించడంలో పాఠశాలలో సిబ్బంది కరస్పాండెంట్ గోపిశెట్టి శ్రీ హరి బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి శ్రీహరి బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కష్టం విద్యార్థి కషి పట్టుదలతో చదవడం వల్ల మండలం మొదటి ర్యాంకు సాధించిందని విద్యార్థులు లక్ష్మి ప్రియని ఆదర్శంగా తీసుకొని లక్ష్యంతో చదివి మంచి మార్కులు సాధించాలని తెలిపారు. మండలంలో ఏబి క్యాండీ క్రమంలో పదవ తరగతి చదువుతున్న బి, స్రవంతి 583 మార్కులతో మండలం సెకండ్ ర్యాంకును సాధించడంతో పాఠశాల ఆధ్యాపకులు పాఠశాల కరస్పాండెంట్ ఎస్, సి ,ఆర్ విద్యార్థిని శాలువాతో సన్మానించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-అనంతసాగరం
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థవైద్యనిపుణులు డాక్టర్ భవాని రామకృష్ణన్ తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా క్షయ వ్యాధికి సంబంధించిన పలు ల్యాబ్ రికార్డులు, గళ్ళ పరీక్షలు తనిఖీ చేశారు.క్షయ వ్యాధిగ్రస్తులతో నేరుగా మాట్లాడి, సకాలంలో మందులు, చికిత్స అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పనితీరును చూసి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ షేక్ మీరాన్ మొహిద్దిన్ ను ప్రత్యేకంగా అభినందించారు.మండల ప్రజలకు రెండు వారాలకు పైబడి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, నీరసం, రాత్రిపూటల్లో చెమట పట్టడం వంటి లక్షణాలు ఉంటే గల్ల పరీక్ష చేయించుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధునాతన ల్యాబ్ ఉందని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, శ్రావణి, ల్యాబ్ టెక్నీషియన్ షేక్. మీరాన్ మొహిద్దిన్, టీబీ సూపర్‌వైజర్లు సుధాకర్, వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


రోడ్డు వేస్తున్న దృశ్యం

## మట్టి రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండల కేంద్రంలో పలువురు రైతుల విజ్ఞప్తుల మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలతో గ్రామంలోని పొలాలకు వెళ్లేటువంటి రోడ్డుకు పంచాయతీ నిధుల నుంచి స్థానిక సర్పంచ్ దిలీప్ కుమార్ చొరవ తీసుకొని రోడ్డు వెంబడి ఉన్నటువంటి కంపచెట్లను ఆ రోడ్డుకు మట్టిని తొలించేందుకు తీర్మానించారు. ఆ తీర్మానం మేరకు గురువారం మట్టి రోడ్డును ప్రారంభించారు. ఎన్నో ఏళ్లగా అవస్థలు పడుతున్నటువంటి పలువురు రైతులు ఆ మట్టి రోడ్డు నిర్మాణంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ ను రైతులు అభినందిస్తున్నారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లిన వెంటనే పంచాయతీ నిధుల నుంచి మట్టి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# ఉగ్రవాదులను తుది ముట్టించాలి

ప్రజాశక్తి–కావలి
ఉగ్రవాదుల దాడిలో అసువులుబాసిన కావలి వాసి మధుసూదన్ భౌతికకాయా నికి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణ కాంత్, పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. గురువారం కావలిలోని మధుసూదన్ స్వగృహానికి చేరుకున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మధుసూదన్ భార్య, పిల్లలతో ఉగ్రవాదుల దాడి విషయాలను అడిగి తెలుసుకుని... వారు ఆ సమయంలో అనుభవించిన మానసిక క్షోభ, దయనీయ పరిస్థితుల పట్ల ఆవేదనతో చలింపోయారు.ఈ సందర్భంగా డిప్యూటీ


మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇది అత్యంత హృదయ విదారక సంఘటన అని, భారతదేశం దీనిని మరచిపోదన్నారు. బాధిత కుటుంబ సభ్యుల బాధ, వారు అనుభవిస్తున్న మానసిక క్షోభ మాటల్లో చెప్పలేనిదిగా భావోద్వేగంతో మాట్లాడారు. సంఘటనను తలుచుకుంటుంటే తన కడుపు రగిలిపోతుందని ఆవేదనకు గురయ్యారు. పర్యాటకులను మీది ఏ మతం అని, ఏ ధర్మం ఆచరిస్తారని అడిగి మరి ఉగ్రవాదులు ఘోరంగా, కిరాతకంగా చంపేశారన్నారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికో.. ఇక్కడికి రాలేదని ఆ కుటుంబాలకు, ఆ బిడ్డలకు తోడుగా ఉంటామని భరోసా కల్పించేందుకే వచ్చినట్లు చెప్పారు. గత పదేళ్లుగా కాశ్మీర్లో ప్రశాంత వాతావరణం ఉందని.. ఈ భరోసాతోనే పర్యాటకులు కాశ్మీర్ అందాలను చూసేందుకు వెళుతున్నారని చెప్పారు. 1986–89 మధ్యకాలంలో సినిమా షూటింగ్‌ల కోసం తను కాశ్మీర్‌కు ప్రతి సంవత్సరం వెళ్లే వాడినని, అక్కడ పరిస్థితులు తనకు బాగా తెలుసు అన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితిలే పునరావృతం కావడం చాలా బాధాకరంగా అభిప్రాయ పడ్డారు. ఈ ఘటనపై మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు పవన్ చెప్పారు. ఉగ్రవాదుల అణచివేతకు భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుం టుందన్నారు. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, సత్యకుమార్ మాట్లాడుతూ 28 మంది భారతీయులను ఎక్కడికక్కడ పేర్లు అడిగి మరీ ఉగ్రవాదులు పాశవికంగా చంపడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. పేర్లు అడిగి చంపడం మీ నాయకులకు చెప్పుకోండి, మీ ప్రధానమంత్రిగా చెప్పుకోండి అని దారుణంగా చంపడం పిరికిపంద చర్య అన్నారు. ప్రపంచ దేశాలన్నీ నేడు భారతదేశం వైపు చూస్తున్నాయని, ఈ ఉగ్రవాద సంస్థలను అణిచివేయడానికి మేము తోడుగా ఉన్నామని చెప్పి అన్ని దేశాలు ఒక తాటిపైకొస్తున్నాయన్నారు. మన ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు (ఒకరు విశాఖపట్నం నుంచి మరొకరు కావలి) నుంచే చనిపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. మధుసూదన్ పార్థివ దేహం కావలికి వచ్చినప్పటి నుంచి జిల్లా యంత్రాంగం అంతా ఇక్కడే ఉందన్నారు. ప్రభుత్వం కూడా అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. శాంతి సామరస్యానికి ప్రతిరూపమైన ఈ భారతదేశంలో ఇటువంటి దేశంలో ఈ ఉగ్రవాద చర్య హేయమైన చర్యగా మంత్రి ఆనం ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఇటువంటి ఘటనలను ఎవరు సమర్థించరన్నారు. ఈ దురదృష్టకరమైన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా మేమున్నామంటూ భరోసా ఇస్తున్నాయని చెప్పారు. మధుసూదన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పది లక్షల రూపాయలు ప్రకటించినట్లు మంత్రి చెప్పారు. మధుసూదన్ కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

## అధికారులను బెదిరించడం సబబు కాదు



ప్రజాశక్తి-కోవూరు: బీసీ నాయకుని పేరుతో ఓ డీలర్ ప్రవర్తిస్తున్న తీరు దారుణంగా ఉందని, ఇటీవల కాలంలో అధికారులకు ఫోన్ చేసి తాను చెప్పిన వారికే పనులు చేయాలని బెదిరించడం ఎంతవరకు నబబని కోవూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు పన్నెం శివకృష్ణ, ఎంపీటీసీ నాగరాజులు తీవ్రస్థాయిలో విమర్శించారు. కోవూరులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం పోతిరెడ్డిపాలెం గ్రామంలో రేషన్ డీలర్‌గా ఉంటున్న ఎం. సుబ్బయ్య అలియాస్ సుభాష్ యాదవ్ గతంలో డీలర్ షిప్లో అవకతవకలు చేసినందుకు సివిల్ సప్లయిస్ శాఖ తొలగించిందన్నారు. మరలా అతను హైకోర్టులో దానికి సంబంధించిన చలానాలు కట్టి ఆర్డర్ తెచ్చుకుని ప్రస్తుతం రేషన్ డీలర్ కొనసాగుతున్నారన్నారు. ఈ వ్యక్తి బీసీ సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు అని ఒక లెటర్ ప్యాడ్ తయారు చేసుకుని అధికారులకు ఫోన్ చేసి తాను చెప్పిన వారికే పనిచేయాలని అధికారులను బెదిరిస్తూ ఉన్నారన్నారు. అసలు ఈ వ్యక్తిని రాష్ట్ర అధ్యక్షులుగా ఎవరు నియమించారో తమకే తెలియదన్నారు. ఈ వ్యక్తి పేద బీసీ కులానికి చెందిన వారికి సహాయం చేయాలే కానీ బీసీ కార్పొరేషన్ ద్వారా వచ్చే రుణాలు ముందు తనకు మాత్రమే ఇవ్వాలని అధికారులను, బ్యాంకర్లను బెదిరిస్తున్నారని, ఇటువంటి వారిపై జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత కోవూరు మండలంలో బీసీ కార్పొరేషన్ రుణాలు అర్హులైన బ్యాంకర్లు ఇవ్వాలన్నారు. ఇతను వ్యక్తిగతంగా తనకు లాభదాయకంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శివప్రసాద్ ఆచారి, నేతలు బెల్లంకొండ విజయకుమార్ గోవింద్, షేక్ అల్తాఫ్, నాటకాల వెంకట్, టవికుమార్, శివకుమార్, శివయ్యలున్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెంకట కృష్ణారెడ్డి

## ఉగ్రవాది దాడిపై ఖండన

ప్రజాశక్తి-కావలి
జమ్మూ కాశ్మీర్‌లోని జరిగిన ఉగ్రవాద దాడిని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించారు."ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు" అని స్పష్టం చేశారు.ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

### వామపక్ష నేతలు

కాశ్మీర్ లో తీవ్రవాదుల దాడిలో అశువులు బాసిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ భౌతిక కాయం వద్దకు చేరుకొని గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. మధుసూదన్ కుటుంబానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అండగా ఉండాలని కోరారు. వామపక్ష పార్టీ ఎప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, తాళ్లూరు మాల్యాద్రి, కరవది భాస్కర్, సిఐటియు నాయకులు కృష్ణ మోహన్, వ్య. కా. సంఘం కావలి మండల అధ్యక్షులు పి. సీతారామయ్య, కార్యదర్శి మారుపూడి రాధాకృష్ణ, కెవిపిఎస్ నాయకులు కే. జాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఎఎస్‌పేట
సిపిఎం నాయకులు మొగల్ నిస్సార్ అహ్మద్ అధ్యక్షతన కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి ఆధ్వర్యంలోఉగ్రవాద దాడిని ఖండిస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కాసేపు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి
వెంగళరావునగర్‌లో హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం సంస్థ సలహాదారులు చెవూరు. ప్రభయ్య దాతృత్వంతో చలివేంద్రం ఏర్పాటుచేశారు. పూర్తిగా ఎండాకాలం ముగిసే వరకు వాటర్ క్యాన్లు తన సొంత నిధులతో అందిస్తానని ముందుకు వచ్చిన సంస్థ సలహాదారులు ప్రభయ్య దాతృత్వం ఎంతో అభినందనీయమని అభినందించారు. కార్యక్రమంలో సయ్యద్. ఘనిబాషా, షేక్. ఖాదర్ బాషా, విజయ్. దేవరకొండ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన సభ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండలంలోని కావలి ఎడవల్లి గ్రామ పంచాయతీలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల అభినందన సభ నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలు రెండవ స్థానం సాధించిన ముప్పురి వర్షితకు (582/600) జి. వెంకటేశ్వర్లు ఐదువేల రూపాయలను అందజేశారు.రెండవ స్థానం సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున అందజేశారు. మూడవ స్థానం సాధించిన ముప్పురి లావణ్య కు 2000 రూపాయలు అందజేశారు.



## పంచాయతీరాజ్ దినోత్సవం

ప్రజాశక్తి-విడవలూరు
పంచాయతీరాజ్ దినోత్సవం విడవలూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నగేష్ కుమారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పనిముట్లు అందజేస్తున్న దృశ్యం

## వ్యవసాయ పనిముట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండలంలోని గుడిపాడు పెద్దబ్బీపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని టి.రజిని ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీతో ఆధునిక వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 28 వ్యవసాయ పనిముట్లను 2024- 25 సంవత్సరానికి సంబంధించి రోటావేటర్ ను గుడిపాడు రైతు సేవా కేంద్ర పరిధిలో కొత్తపల్లికి చెందిన బొర్రా కృష్ణారెడ్డికి, పంపిణీ చేశారు.

## ఎడవల్లిలో మట్టి నమూనా సేకరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి దేవసేనమ్మ, వ్యవసాయాధికారి టి.రజిని ఆధ్వర్యంలో మట్టి నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ మట్టి పరీక్షల వలన నేల స్వభావం అందుబాటులో ఉన్న పోషకాలు, తెలుసుకోవడం వలన అందిం చాల్సి నటువంటి పోషకాలను, తగిన పరిమాణంలో అందించాలన్నారు. అనవసర ఖర్చులను తగ్గించి నాణ్యమైన అధిక దిగుబడులను సాధిం చొచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ కే చిరంజీవి, విఎఏ. జి. హేమంత్ పాల్గొన్నారు.



## రిటైర్డ్ టీచర్‌కు సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని చిలకపాడు ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రాధాకృష్ణమూర్తిని పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, బంధుమిత్రులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాసులు మాట్లా డుతూ విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాలల అభివృద్ధికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. అనంతరం నిర్వహిం చిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.




## ప్రభుత్వ పాఠశాలలో ఫస్ట్ ర్యాంక్

ప్రజాశక్తి-బిట్రగుంట
పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాత బిట్రగుంట విద్యార్థిని విద్యార్థులు విజయదుందుభి మోగించారు.కొండ బిట్రగుంట గ్రామానికి చెందిన రాచూరి లక్ష్మయ్య కుమార్తె రాచూరి జ్యోతిర్మయి 576 మార్కులతో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.పాత బిట్రగుంట గ్రామానికి చెందినటువంటి దేవినేడి నారాయణ కుమార్తె దేవినిడి లక్ష్మీప్రసన్న 559 మార్కుల తో ద్వితీయ స్థానంలో నిలిచింది.తాళ్లూరు గ్రామానికి చెందినటువంటి తిరుపతి గోవిందు కుమారుడు తిరుపతి శ్రావణ్ 553 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. ముగ్గురు కూడా వ్యవసాయం కూలీలుగా ఉన్న కుటుంబాలు చెందిన వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ కనకరావు తెలిపారు..మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాచూరి జ్యోతిర్మయి ప్రథమ స్థానంలోనూ దేవినేని లక్ష్మీ ప్రసన్న తతీయ స్థానంలో నిలిచినందుకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఆర్ కనకారావు గారు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ తాత మదన్ విద్యార్థులను అభినందించారు.


సన్మానిస్తున్న దృశ్యం

## విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-కలిగిరి
రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షా ఫలితాలు విడుదలలో భాగంగా మండలంలోని ఆర్‌అండ్ బి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సత్కరించి అభిమానాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుసుపాటి ప్రవీణ్ పదవ తరగతిలో అత్యధిక మార్పు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు గంగపట్ల అలేఖ్య , రోడ్డ మేరి స్మైలీ ద్వితీయ, తృతీయ స్థానాల్లో చదువులో మంచి స్థానాలు సాధించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా ఉరుసుపాటి దేవరాజు, మంద మోజేష్ , కలిగిరి పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, నంది పోగు వెంగళరావు , బొర్రా వెంగళరావు ,గోసాల కొండలరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యార్థులను ఘనంగా సన్మానిం చారు. ఇంతటి ఘనత సాధించిన ఆయా పాఠశాల హెడ్మాస్టర్లకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు.

## 29,30 తేదీల్లో వజ్రోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు
ఆచార్యా ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిర్భావం చెంది 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫామ్ లో ఏప్రిల్ 29 , 30 తేదీలలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ జి లలిత శివజ్యోతి తెలియజేశారు. చిన్న కమతాల్లో సుస్థిరమైన నికర ఆదాయం పొందగలిగే సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు. రైతు సదస్సుతో పాటు వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల సాంకేతికతను ప్రదర్శించడానికి స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. రైతులు భారీగా పాల్గొన్నారు..

## వేలంపాట వాయిదా..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
కనిగిరి-దువ్వూరు రిజర్వాయర్‌కు గురువారం జరగాల్సిన వేలం పాటలను వాయిదా వేస్తున్నట్లు మత్స్య శాఖ అభివృద్ధి అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రిజర్వాయర్ కు సంబంధించిన మొత్తాన్ని సంఘ సభ్యులు కట్టకపోవడంతో రిజర్వాయర్ లోని చేపలు పట్టేందుకు వేలంపాట నిర్వహించాలని ముందుగా నిర్ణయించుకున్నామన్నారు. పాలకమండలి సభ్యులు తమకు నిర్ణీత గడువును ఇప్పిస్తుంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తామని ముందుగా 50 శాతం మొత్తాన్ని మత్స్యశాఖ అధికారులకు చెల్లిస్తామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలికంగా వేలంపాటను వాయిదా వేశామని తెలిపారు. గడువు లోపల మొత్తాన్ని చెల్లించనిచో తిరిగి వేలంపాటలను నిర్వహిస్తామని తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-అనంతసాగరం
మండలంలోని బొమ్మ వరం గ్రామంలోని పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు.ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్ఐ సూర్య ప్రకాష్ రెడ్డి, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు, వారి సిబ్బందితో కలిసి గ్రామ శివారులో ఆకస్మిక దాడులు చేపట్టారు. పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి 5 బైకులు, రూ.69,500 నగదును సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలియజేశా రు.ప్రభుత్వ నిషేధంలోని పేకాట, కోడిపందేలు ఇతర జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపైకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు.

## రాజుకు నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి
మాజీ ఎంపీటీసీ సభ్యులు అంస్ట్రాంగ్ రాజు అకాల మరణం ఈ ప్రాంతానికి తీరనిలోటని ఆయన భౌతిక కాయం వద్ద ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతన బోయిన బయన్న, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, ఎస్ సి సెల్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ విపత్తులపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామంలో జాతీయ విపత్తులపై అన్ని శాఖల విభాగాల వారితో మార్క్ డ్రిల్ కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఆర్‌డిఒ వంశీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ విపత్తును ముందు గానే ఎదుర్కొ నేందుకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు అన్ని శాఖల అధికారులతో మార్క్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రమణ్యం, బిట్టుకుంటా ఎస్సై బొజ్జ నాయక్, అన్ని శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం, కడనూతల గ్రామం ఉమామహేశ్వరపురం గ్రామాలలో వ్యవసాయానికి సంబంధించి మట్టి నమూనాలను సేకరించినట్లు మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోగోలు మండలంలోని కడనూతల, ఉమామహేశ్వరపురం గ్రామాల్లో పొలాల్లో ఆరుతడి మంటలు వేసుకునేందుకు రైతులలో అవగాహన కార్యక్రమం నిర్వహించి గ్రామాల పొలాల్లోని మట్టి నమూనాలను సేకరించి పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.